# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 03(వృదయం ప్రతినిధి):ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి అని 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి అన్నారు బుధవారం పలిమెల మండల కేంద్రంలోని సర్వాయిపేటలో నామినేషన్లు పరిశీలన, మహదేవపూర్ మండలంలోని అంబటపల్లి, ఎల్కేశ్వరంలలో నామినేషన్లు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రచార కార్యక్రమాలు, వాహనాలను నిశిత పరిశీలన చేయాలని సూచించారు. నామినేషన్ కేంద్రాలలో సౌకర్యాలు, నామినేషన్ల స్వీకరణ విధానాన్ని సమీక్షించారు. ఆర్.ఓ., ఏఆర్ఓలతో నామినేషన్ పత్రాల పరిశీలన, రికార్డుల నిర్వహణ, నమోదు అభ్యర్థులకు అందించే మార్గదర్శకాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లు పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఎఫ్ ఎస్ టి బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలని, స్వాధీనం చేసుకున్న వస్తువులు, చేపట్టిన చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళి అమలులో పటిష్ట పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. ఎన్నికలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ ఎంపీడీవో రవీంద్రనాథ్ తోపాటు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# హిందువుల మనోభావాలు దెబ్బతీస్తే ఖబర్దార్

- నామోజీ హెచ్చరిక
- పేటలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం
- కాలుతున్న దిష్టిబొమ్మను తొలగించిన పోలీసులు



నారాయణపేట టౌన్ డిసెంబర్ 03(వృదయం ప్రతినిధి) హిందువుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడితే ఖబర్దార్ అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ ఘాటుగా హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళను అవమానకర రీతిలో మాట్లాడి హిందువుల మనోభావాలు దెబ్బతియడాన్ని నిరసిస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం సి ఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ ను బిజెపి కార్యకర్తలు దహనం చేశారు. ఈ సందర్భంగా నాగు రావు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఎం ఐ ఎం సహవాసంతో వారి మెప్పుకోసం హిందువులను హిందూ దేవుళ్ళ ను అవమానిస్తున్నారని దానిని తీవ్రంగా ఖండించారు ఏక హిందువు అయి ఉండీ ఓట్లకోసం అవమానిస్తే హిందూ సమాజం ఉరుకొదని ఖబర్ధార్ అని హెచ్చరించారు. కాంగ్రెస్ అంటే ముస్లిం ముస్లిం అంటే కాంగ్రెస్ అన్న రేవంత్ రెడ్డి అసలు రంగు ను హిందువులు గుర్తించాలని అన్నారు. ఇప్పటికైనా హిందువులు అంతా జాగృతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఓట్లు వేసి గెలిపించిన హిందువులు అదే ఓటుతో సరైన బుద్ది చెప్పాలని కోరారు. పోలీసులు రాక ముందే దిష్టి బొమ్మకు దిష్టి బొమ్మను తగుల బెట్టారు. పోలీసులు అడ్డుకుని తొలగించి నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్య యాదవ్,సిద్ది వెంకట్ రాములు,నందు నామాజీ,మిర్చి వెంకటయ్య,సత్య రఘు పాల్,శ్రీనివాస్ రెడ్డి,గోపాల్ యాదవ్,వెంకటయ్య,శ్రీనివాస్, మణి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జువ్వాడి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసిన చింతలపేట నూతన సర్పంచ్ ఉపసర్పంచ్



కోరుట్ల డిసెంబర్ 03 (వృదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని మెట్పల్లి మండలం చింతలపేట గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట చిన్నయ్య ఉప సర్పంచ్ గా బోత్కూరి లింగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ తోట చిన్నయ్య ఉపసర్పంచ్ బోత్కూరి లింగారెడ్డి కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలవగా వారికి జువ్వాడి కృష్ణారావు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు చింతలపేట గ్రామ నూతన సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన తోట చిన్నయ్య ఉపసర్పంచ్ బోత్కూరి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గురు స్థానంలో బాబాకి భక్తులచే క్షీరాభిషేకం...

కోరుట్ల డిసెంబర్ 03 (వృదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సాయిరామ దేవాలయంలో తేదీ 4 12 2025 గురువారం ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి 11 గంటల 30 నిమిషాల వరకు గురు స్థానంలో శ్రీ బాబా వారికి భక్తులచే క్షీరాభిషేకం మధ్యాహ్నం నాలుగు గంటల నుండి కోరుట్ల పట్టణ పురవీధులలో సాయినాథుని రథోత్సవం కలదు ఇట్టి ఉత్సవ కార్యక్రమానికి కురుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో అధిక సంఖ్యలు విచ్చేసి బాబా కృపకు పాత్రులు కాగలరని దేవాలయ కార్య నిర్వహణ అధికారి కే కాంతరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా నిర్వహించే రథోత్సవం దేవాలయం నుండి కొత్త బస్టాండ్ ప్రసాద్ ఎలక్షన్ రోడ్ ఇందిరా రోడ్ కూరగాయల మార్కెట్ రోడ్ బురుజు కాల్వగడ్డ జవహర్ రోడ్ వెంకటేశ్వర స్వామి దేవాలయర్ కొత్త బస్టాండ్ నుండి మెయిన్ రోడ్ మీదుగా దేవాలయం కు చేరును కావున ఇట్టి కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి కే కాంతరెడ్డి తెలిపారు

# గుర్తులు సై

వెల్దండ డిసెంబర్ 3 (వృ దయం ప్రతినిధి) పంచాయతీ ఎన్నికలలో పోటీకి దిగిన సర్పంచు లు వార్డు సభ్యుల కు బుధవారం గుర్తులు కేటాయించారు గుర్తులు రాకున్నా ఉధృతంగా ప్రచారం చేసిన నాయకులు కార్యకర్తలు గురువారం నుండి గుర్తులతో ప్రచారం చేసేందుకు సిద్ధమయ్యారు ఇప్పటినుంచి ఒక లెక్క గుర్తులు వచ్చాక మరో లెక్క అన్న రీతిలో ప్రచారానికి తెర లేపనున్నారు ఆయా పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు పార్టీ కండువాలు ధరించడంతోపాటు గుర్తుల కండువాలంతరించి ప్రచారం చేయనున్నారు చాలామందికి గుర్తులు సమస్యగా మారాయి తమకు కేటాయించిన గుర్తులను ఓటర్లకు తెలిసేలా అభ్యర్థులు జాగరుకతతో వ్యవహరించవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి ఇదిలా ఉంటే ఎన్నికల సమయం తక్కువగా ఉండడంతో ఎవరు ఎక్కడ మో గ్గు చూపుతున్నారో అభ్యర్థులకు తెలియని పరిస్థితి దాపురించింది చాలా గ్రామాలలో బిజెపి టీఆర్ఎస్ ఏకమై పోటికి దిగాయి కొన్నిచోట్ల కాంగ్రెస్ లోనే ఇద్దరు ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు గతసారి జరిగిన ఎన్నికలకు భిన్నంగా ఈసారి సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నాయని అనడంలో అతిశయోక్తి లేదు

# సమిష్టి కృషితో మల్లారం సర్పంచి స్థానాన్ని కైవసం చేసుకుందాంబీకాంగ్రెస్ సిపిఐ నేతలు.



మధిర,డిసెంబర్ 3 (వృదయం ప్రతినిధి): సర్పంచ్, వార్డుసభ్యుల ఎన్నికలలో సమిష్టి కృషితో సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకోవటానికి కాంగ్రెస్,సిపిఐ శ్రేణులు సమాయత్తం కావాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పిలుపునిచ్చారు. మధిర మండల పరిధి మల్లవరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ సర్పంచ్ అభ్యర్థి కామ్రేడ్ మందడపు రాణిని కాంగ్రెస్ పార్టీ బలపరిచినట్టు సిపిఐ కాంగ్రెస్ ఉమ్మడి సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ,మల్లారంలో సిపిఐ విజయానికి కాంగ్రెస్,సిపిఐ పార్టీల ప్రతీ కార్యకర్త ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో కర్నాటి రామారావు,విజయ్ తన్నీరు,రామకృష్ణ,కరివేద దుర్గ భవాని,కరివేద రాంబాబు,పరుచూరి రాము, వెంకటేశ్వరావు,మచ్చ వెంకటేశ్వరరావు,మడుపల్లి లక్ష్మణ్,కొంగర మురళి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చెస్తా ఆశిర్వదించండి

## రాయపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ రెబల్ సర్పంచ్ అభ్యర్థి గారే సహేంద్ర బిక్షపతి



రాయపర్తి డిసెంబర్ 3 (వృదయం ప్రతినిధి): రాయపర్తి గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి గా గారే సహేంద్ర బిక్షపతి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడంలో ముందుంటామన్నారు. గ్రామంలో ప్రధాన సమస్య అయిన త్రాగునీటి సమస్య అయినా తీర్చడాన్ని గ్రామ అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లేనప్పుడు సర్పంచ్ అభ్యర్థిగా గారే బిక్షపతి, అధికార పార్టీతో దీటిగా ప్రచారం చేసి కొంత తేడాలు ఓటమి చూసి తర్వాత ఎంపీటీసీగా పోటీ చేసి సల్ప ఓటమితో ఓడిపోయి కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి వంటిదని పార్టీ మారకుండా కష్టపడి 35 సంవత్సరాల ఎమ్మెల్యేలను చూడలేని రాయపర్తి మండలం ఇప్పుడు కష్టంలో ఉండే కాంగ్రెస్ పార్టీకి వెన్నంటూ ఉన్న బిక్షపతికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ ఇవ్వపోగా గారే బిక్షపతి సతీమణి సహేంద్రను భారీలో దించి ఇంటింటా బాల్ పట్టుకొని ప్రచారం చేస్తుంటే ప్రతి వాడలో తిరుగుతూ తప్పకుండా మా అమూల్యమైన ఓటు నీకే ఏస్తామని హామీ ఇస్తూ భరోసా కల్పించిన ఓటర్లకి గారే బిక్షపతి ప్రత్యేక దండాలు పెడుతూ ఈసారి నన్ను గెలిపించితే అన్ని విధాలుగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండి గౌస్ ఖాన్, ఆకారపు శంకర్, మాజీ ఉపసర్పంచ్ ఎండి మహమ్మద్, మాజీ వార్డ్ మెంబర్ ముద్రబోయిన వెంకన్న, చిన్నాల యాదమ్మ, వెంకటమ్మ, కుంట సోమయ్య, కుక్కల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నందిన్నె పాఠశాలలో తాగు నీటి కోసం ఎగబడుతున్న విద్యార్థులు

గద్వాల డిసెంబర్ 03 (వృదయం ప్రతినిధి)1గద్వాల నియోజకవర్గం కేటి దొడ్డి మండలంనందిన్నె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తామనీ, ప్రైవేటుకు దీటుగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ప్రకటనలు ప్రగల్బాలు పలకడం తప్ప. క్షేత్ర స్థాయిలో అమలుకాలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థులకు కనీసం తాగు నీటి కష్టాలు తీరలేడం లేదు. కేటిదొడ్డి మండలం నందిన్నె మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు త్రాగేందుకు మంచినీటి సౌకర్యం లేదు. మధ్యాహ్న భోజనం చేసేటప్పుడు నీటి కోసం విద్యార్థులు ఎగబడే పరిస్థితి నెలకొంది. మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత ప్లేట్లు, చేతులు కడుక్కునే నీళ్లనే తాగుతున్నారు. అంతేకాకుండా విద్యార్థులకు అందనంతా ఎత్తులో వాటర్ కనెక్షన్లు ఉండటంతో ప్లేట్లు కడుక్కునేందుకు విద్యార్థులు ఎగబడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి సమస్యను ఇబ్బందులు లేకుండా చూడాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పలువురు కోరుతున్నారు.



# సైబర్ నేరాల సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి...


## సైబర్ నేరాలు సైబర్ భద్రత పై అవగాహన గురించి సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం...



జగిత్యాల డిసెంబర్ 03 (వృదయం ప్రతినిధి) జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో పాఠశాల కళాశాల విద్యార్థులకు సైబర్ జాగక్త దివాస్ లో భాగంగా ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అనే ప్రత్యేక కార్యక్రమం మౌంట్ కార్మెల్ స్కూల్ లో నిర్వహించారు ఈ సందర్భంగా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన నివారణ గురించి విద్యార్థులకు వివరించారు సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే అవగాహన తప్పని సరి అని డిజిటల్ జాగ్రత్తలు పెరగాలని సూచించారు ప్రస్తుతం వ్యాపార పెట్టు బడులు ఆన్లైన్ స్టాక్ ట్రేడింగ్ ఐపిఓ స్కామ్ల పేరుతో జరుగుతున్న మోసాలు అత్యధికంగా నమోదు అవుతున్నయని సైబర్ ఫిర్యాదు లో ఆర్థిక నష్టాల పరంగా ఎక్కువ కేసులు నమోదు అవుతున్నాయన్నారు అంతే కాకుండా ప్రస్తుత కాలంలో వాట్సప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈకార్యక్రమ%శీ%లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు సమాజానికి అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు ఉపాధ్యాయులు కూడా సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్.ఐ లు కృష్ణ దినేష్ సైబర్ క్రైమ్ సిబ్బంది ఉపాధ్యాయులు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు

# హిందువుల మనోభావాలు దెబ్బతీస్తే ఊరుకునే ప్రసక్తి లేదు...

## : బిజెపి అధ్యక్షుడు నరేంద్ర చౌదరి



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 3,(వృదయం ప్రతినిధి),భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన గాలికి వదిలేసి మత విద్వేషాలు రెచ్చగొట్టేలా హిందువుల మనోభావాలను కించపరిచేలా చేసినటువంటి వ్యాఖ్యానాలను బిజెపి తీవ్రంగా ఖండిస్తు ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలనతో అస్తవ్యస్తం చేస్తుందని రాజకీయ పబ్బం గడుపుకోవటానికి మతతత్వ విద్వేషాలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించటాన్ని తప్పుబట్టారు. తెలంగాణలో అధికారంలోకి రావడానికి 6 గ్యారంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ తెలంగాణ ప్రజానీకాన్ని తప్పుదారి పట్టిస్తుందని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి సమాధానం చెప్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రొఫెసర్ చంద్రమౌళి, డాక్టర్ రాజు, జక్కుల రవి యాదవ్, రచ్చ చక్రధర్, ప్రధాన కార్యదర్శులు సాయి కిషోర్, మదన్ గౌడ్, ఉపాధ్యక్షులు శివకుమార్ గుప్తా, కార్యదర్శులు లక్ష్మి, విత్తనాల సతీష్, ఓబీసీ నాయకులు వేణుమాధవ్, డివిజన్ నాయకులు జమ్ముల బాబు చౌదరి, యువ నాయకులు నరసింహారెడ్డి, భరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్..

సత్తుపల్లి డిసెంబర్ 3 (వృదయం ప్రతినిధి) గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ పరిశీలించారు. తల్లాడ మండలం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తుతో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలన్నారు.



వుదయం



## జయశంకర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

### ఫౌండేషన్ చైర్మన్ అయిల్ మారుతిని సన్మానించిన కలెక్టర్ ఎస్పీ.



భూపాలపల్లి 3 భూపాలపల్లి వుదయం ప్రతినిధి.వికలాంగుల దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన కార్యక్రమంలో జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి పాల్గొని మానసిక వికలాంగుల స్కూల్ పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ఆ పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది అలాగే అయిలి మారుతీ చేస్తున్న సేవలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గుర్తించి అయిలి మారుతీ ని ప్రత్యేకంగా సన్మానించారు అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సంకిర్త్ , మరియు జడ్జి , డి డబ్ల్యు ఓమల్లేశ్వరి , డి ఎం హెచ్ ఓ మధుసూదన్ , మరియు తదితర సభ్యులు అందరూ పాల్గొని మారుతి ని అభినందించారు.

## ఆసుపత్రి భవనాల నిర్మాణానికి స్థల సమస్యలకు సంబంధించి నివేదికలు అందచేయాలి

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 03(వుదయం ప్రతినిధి):ఆసుపత్రి భవనాల నిర్మాణానికి స్థల సమస్య ఉన్న ప్రాంతాలపై కాటారం సబ్ కలెక్టర్, భూపాలపల్లి ఆర్డీఓకు నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పంచాయతీ రాజ్, టీజీఈడబ్ల్యూఐడీసీ, ప్రణాళిక శాఖలకు చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న పనులు, పురోగతి, నిధుల వినియోగం, భౌతిక ప్రగతి వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య కళాశాలల్లో రూ.75 లక్షల వ్యయంతో చేపడుతున్న అదనపు తరగతి గదుల భవనం త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని సూచించారు. ఈ భవనం చాలాకాలంగా నిర్మాణంలో జాప్యం జరుగుతోందని వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. అలాగే కృటికల్ కేర్ కేంద్రాన్ని జనవరి నెలలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిబ్బంది సమయ పాలన పాటించాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీఓ బాబూరావు, టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ ప్రసాద్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## 20 సర్పంచ్ ల 41 వార్డ్ సభ్యుల దరఖాస్తుల స్వీకరణ

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 03(వుదయం జిల్లా ప్రతినిధి):మహాదేవపూర్ మండలంలో 20 సర్పంచ్ ల 41 వార్డు సభ్యుల దరఖాస్తులను స్వీకరించినట్లు మహాదేపూర్ ఎంపీడీవో రవీంద్రనాథ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు గ్రామపంచాయతీ వారిగా సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లకు అభ్యర్థుల నుండి నామినేషన్ పత్రాలను స్వీకరించినట్లు తెలిపారు దానిలో భాగంగా అన్నారం గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ అభ్యర్థుల దరఖాస్తులు 3, వార్డ్ సభ్యుల దరఖాస్తులు 2, మద్దులపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థుల దరఖాస్తులు 3, ఎడపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థుల దరఖాస్తులు 3, వార్డు సభ్యుల అభ్యర్థుల దరఖాస్తులు 8, కుదురుపల్లి సర్పంచ్ అభ్యర్థిగా దరఖాస్తు 1, వార్డ్ మెంబర్ల దరఖాస్తులు 3, కాలేశ్వరం సర్పంచ్ అభ్యర్థుల దరఖాస్తులు 2, వార్డ్ మెంబర్ల దరఖాస్తులు 2, మెట్పల్లి సర్పంచ్ అభ్యర్థి దరఖాస్తులు1, వార్డ్ మెంబర్లను దరఖాస్తులు 1, బొమ్మపూర్ సర్పంచ్ అభ్యర్థుల దరఖాస్తులు 2, వార్డ్ మెంబర్లుగా దారుఖస్తులు 2, పెద్దంపేట్ సర్పంచ్ అభ్యర్థుల దరఖాస్తులు1, వార్డ్ మెంబర్ అభ్యర్థులుగా దరఖాస్తులు 7, అంబటి పెల్లి సర్పంచ్ అభ్యర్థులుగా దరఖాస్తులు 2 వార్డ్ మెంబర్ దరఖాస్తులు 7 మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థి దరఖాస్తు1, వార్డ్ మెంబర్ దరఖాస్తులు3, బ్రాహ్మణపల్లి సర్పంచ్ అభ్యర్థిగ్గా మెంబర్ గా పోటీ చేసే అభ్యర్థుల వద్ద నుండి నామినేషన్ దరఖాస్తు పత్రాలను స్వీకరించినట్టు ఎంపీడీవో తెలిపారు.

## ఎన్నికల నియామావళి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలి...

- జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్
- స్వేచ్ఛాయుతంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహణ...
- ఎన్నికల వేళ సోషల్ మీడియా పై మరింత నిఘా...



జగిత్యాల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) సర్పంచ్ ఎన్నికల నేపద్యంలో పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించవలసిన విధులు విధానాల పై జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఎస్పి అశోక్ కుమార్ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయితి ఎన్నికలు మూడు విడుతలలో జరిగే ఎన్నికలు పూర్తి స్థాయి పటిష్ట భద్రత ఏర్పాట్లతో ప్రశాంత వాతావరణంలో నిర్వహిద్దామని ఎన్నికల నిర్వహణలో ఇప్పటికే అనుభవం ఉన్న అధికారులు సిబ్బంది నూతనంగా డిప్లాయ్ అయిన సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ సమన్వయంతో పని చేయాలని సూచించారు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తూ అక్రమ మద్యం నగదు ఉచితాల పంపిణీపై నిఘా ఉంచుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్ నిర్వహించాలని సూచించారు ప్రతి ఒక్క అధికారికి తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలింగ్ లొకేషన్లు పోలింగ్ కేంద్రాలు రూట్ మొబైల్ గురించి పూర్తి అవగాహన ఉండాలన్నారు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ చేస్తూ ఎన్నికల నియమావళి విరుద్ధంగా ఓటర్లను ప్రలోభపరిచేలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి పటిష్టమైన బందోబస్తు పై తగు సూచనలు సలహాలు చేశారు ఎన్నికల సందర్భంగా గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నెరస్థులతో పాటు ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడేవారు రౌడి షీటర్స్ పై,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఉంచి అవసరం అయితే బైండోవర్ చేయాలని ఆదేశించారు ఎన్నికల అనంతరం నిర్వహించే విజయోత్సవ ర్యాలీలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచి ,ప్రజా శాంతి భద్రతలకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారుసోషల్ మీడియాపై నిఘా మరింత నిఘా : గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా విద్వేషాలు రేచ్చగోట్టేల ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు పోస్ట్ చేసిన షేర్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ ఆదేశించారు ఈ వెంకటరమణ రఘు చందర్ రాములు ఎస్పి డిసిఆర్బి ఐటి కోడ్ ఇన్స్పెక్టర్లు రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు సిఐ లు ఎస్ఐ లు పాల్గొన్నారు

## అతి వేగంగా వెళ్లే లారీ పట్టివేత

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 03(వుదయం జిల్లా ప్రతినిధి):అతివేగంగా వెళ్లే లారీని పట్టుకున్నట్లు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా జంగేడు గ్రామానికి చెందిన మల్లాడి మహేందర్ రెడ్డి అనే లారీ డ్రైవర్ అతివేగంగా ఆజాగ్రత్తగా హై స్పీడ్ తో లారీని నడిపినందున అతడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ధన్వాడలో రెండు తండాలు సర్పంచి ఏకగ్రీవం





ధన్వాడ డిసెంబర్ 3 ( వుదయం ప్రతినిధి) ధన్వాడ మండల కేంద్ర పరిధిలోని రెండు తాండాలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాయి ఒక్కొక్క తండా ఒక్కొక్కటి నామినేషన్ వేసినారు మంది పల్లి పాత తండా నుండి సర్పంచిగా నీలియ నాయక్ దుండిగు తాండ రెండు వేయాలి మరియు సర్పంచులు మాట్లాడుతూ మేము మా తాండాలని అభివృద్ధి చేస్తామని మరి ఏకగ్రీవానికి వచ్చిన డబ్బులు తాండ అభివృద్ధికి ఖర్చు చేస్తామని ఆయన అన్నారు

## మధిర టివిఎం ప్రాంగణంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం.

మధిర,డిసెంబర్ 3(వుదయం ప్రతినిధి)మధిర మండలంలోని టీవీఎం ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని భవిత కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా విశ్రాంత ఎంపీడీఓ మాధవరపు నాగేశ్వరరావు,పుతుంబాక కృష్ణప్రసాద్ , టీవీఎం ఇంచార్జి హెచ్ఎమ్ పి.అహ్మద్ ఖాన్,సి ఎ ఎస్ మధిర డా. ఏ. రాజ్ కుమార్ హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి పిల్లలు వారి పేరెంట్స్ తో హాజరైనారు. పిల్లల కోసం ప్రత్యేకంగా వినోదభరితమైన గేమ్స్ నిర్వహించి, విజేతలకు ప్రైజులు కూడా అందజేయడం జరిగింది. పిల్లలు చూపిన ఉత్సాహం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినఐ ఆర్ ఈ పి వి.రామకృష్ణ,స్పెషల్ టీచర్లు వై సూరయ్య,ఎస్ ఎ.కె.కోటేశ్వరరావు,ఎస్ జి టీ సేవలు నిజంగా ప్రశంసనీయం.ఈ ప్రత్యేక దినోత్సవం ద్వారా దివ్యాంగ పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్నిపెంపొందించడం, వారి ప్రతిభను వెలుగులోనికి తేవడం, సమాన అవకాశాలపై అవగాహన కల్పించడం మా ప్రధానలక్ష్యం.దివ్యాంగత అనేది ఒక అడ్డంకి కాదు సరైన అవకాశాలు ఇస్తే ప్రతి పిల్లాడు అద్భుతాలు చేయగలడన్నారు.



## కన్నుల పండుగగా శ్రీ తిమ్మప్ప స్వామి తెప్పోత్సవం



గద్వాల డిసెంబర్ 3 (వు దయం ప్రతినిధి) ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో బుధవారం సాయంత్రం స్వామివారి తెప్పోత్సవం కోనేరులో అంగరంగ వైభవంగా జరిగింది. వందలాదిమంది భక్తులు రాగా కోనేరులో హంస వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని తెప్పోత్సవాన్ని ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, సత్య చంద్రారెడ్డి, అర్చకులు వాల్మీకి పూజారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం శేష వాహనంపై స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు, అనిల్, సీతారాంరెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర రావు, రామచంద్రారెడ్డి, ఆర్యవైశ్య నాయకులు శ్రీనివాసులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

### అశ్వరావుపేట సిఐ, నాగరాజు దమ్మపేట ఎస్సై, సాయి కిషోర్ రెడ్డి



దమ్మపేట డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి): దమ్మపేట మండల పరిధిలో గల గ్రామపంచాయతీలైన నాచారం మరియు పెద్ద గొల్లగూడెం గ్రామాల నందు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల నందు పోటీ చేయు వివిధ రకాల పార్టీల అభ్యర్థులు మరియు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి ఈ యొక్క స్థానిక ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు పాటించవలసిన నియమాల గురించి వివరించడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అశ్వరావుపేట సీఐ, నాగరాజు, మరియు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సైదేల్లీపురం సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన ధనలక్ష్మి ఏకగ్రీవం



మధిర, డిసెంబర్ 3 )(వుదయం ప్రతినిధి) మధిర మండల పరిధిలోని సైదేల్లిపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన నెల్లూరి ధనలక్ష్మి ఏకగ్రీవం అయ్యారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహారణ గడువు మంగళవారం.సైదేల్లివురం గ్రామపంచాయతీ సర్పంచి పదవికి ధనలక్ష్మి తో పాటు మరో ఐదుగురు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన ఆరుగురు అభ్యర్థుల్లో ఐదుగురు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన ధనలక్ష్మి ఏకగ్రీవం అయ్యారు. గ్రామంలో అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులుగా ఉన్న నెల్లూరి కమలాకరావు సతీమణి ధనలక్ష్మి సైదల్లిపురం పంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవం కావడం పట్ల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ హర్షం వ్యక్తం చేశారు.

## మధిర మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి



మధిర,డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి): మధిర మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని తహసిల్దార్ రాళ్ల బండి రాంబాబు కోరారు. మంగళవారం స్థానిక తహసీల్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సిఐలు రమేష్, మధు, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. మధిర మండలంలో 27 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో సైదెల్లిపురం, సిద్ధినేనిగూడెం రెండు సర్పంచ్ పదవులు ఏకగ్రీవం అయ్యాయని ఆయన తెలిపారు. అదేవిధంగా మండలంలోని సిద్ధినేనిగూడెం గ్రామపంచాయతీలో 10 వార్డులు, సైదేల్లిపురంలో ఆరు, దేశనేనిపాలెం లో 8 వార్డులు నాగవరప్పాడు 5 వార్డులు, మాటూరుపేట, ఖమ్మంపాడు, వంగవీడు గ్రామపంచాయతీలో ఒక్కొక్క పాఠశాలల సమీపంలో మైకులను అతి తక్కువ శబ్దంతో పెట్టాలన్నారు. మైక్ పర్మిషన్ ఈనెల తొమ్మిదో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకే ఉంటుందన్నారు. తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల రూపాయలు కంటే ఎక్కువ తీసుకువెళ్లొద్దన్నారు. ఒకవేళ తీసుకొని వెళితే దానికి సంబంధించిన బిల్లులు ఉండాలన్నారు.బెల్టు షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తావని హెచ్చరించారు.

## కోకాపేటలో మూడో విడత భూముల వేలం.. హెచ్ఎండీఏకు రూ.వెయ్యి కోట్ల ఆదాయం

హైదరాబాద్: కోకాపేట నియోపొలిన్ భూములకు మూడో విడత వేలం ప్రక్రియ ముగిసింది. ఇవాళ ప్లాట్ నెంబర్ 19, 20లోని 8.04 ఎకరాలకు అధికారులు ఈ-వేలం నిర్వహించారు. ప్లాట్ నెంబర్ 19లో ఎకరానికి రూ.131 కోట్లు, ప్లాట్ నెంబర్ 20లో ఎకరం రూ.118 కోట్ల ధర పలికింది. ఇవాళ 8.04 ఎకరాలకు హెచ్ఎండీఏకు రూ. వెయ్యి కోట్ల ఎకరాల భూమిని ఎవేలం వస్తోంది. కోకాపేట గోల్డెన్ మైల్‌లోని 2 ఎకరాలు, మూసాపేటలోని 15 ఎకరాలకు డిసెంబర్ 5న ఈ-వేలం వేయనుంది.



# 126 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల అందజేత...

**– ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ రాయల్ ఫంక్షన్ హాల్ లో జగిత్యాల పట్టణానికి చెందిన 126 మంది ఆడబిడ్డలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు 3500 కేటాయిస్తే జగిత్యాల కు 4700 లకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

అర్బన్ హౌసింగ్ కాలనీ లను జగిత్యాల లో కలపడం జరిగిందని గెజిట్ కూడా రావడం జరిగిందని జగిత్యాల పట్టణంలో సమానంగా అర్బన్ హౌసింగ్ కాలని అభివృద్ధి చేస్తానన్నారు జగిత్యాల పట్టణంలో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని సమగ్ర జగిత్యాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానన్నారు జగిత్యాల కు ముఖ్యమంత్రి 62 కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగిందని జగిత్యాల లో మార్కెట్ లు వైద్యం విద్య అభివృద్ధికి కృషి చేస్తానని పేదల సొంతింటి కల సాకారం చేయాలనేదే ప్రభుత్వ ఉద్దేశం కనుకనే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం చేపట్టిందని జగిత్యాల నియోజకవర్గంలో పండగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

పేద ప్రజల సొంతింటి కల సాకారం కోసం 4500 పైగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని 12 ఇండ్ల లబ్ధిదారులు ఒక కమిటీ గా ఏర్పడి కాలని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారుల దృష్టికి సమస్యలు విషయాన్ని తెలపాలని సూచించారు తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం లో అభివృద్ధి సంక్షేమం రెండు సమానంగా జరుగుతున్నాయన్నారు జగిత్యాల పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం మద్దతు ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువాల జ్యోతి లక్ష్మణ్ డిఈ ఆనంద్ తాజా మాజీ కౌన్సిలర్ లు నాయకులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడం కూల్చివేత...



కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అయిలాపూర్ రోడ్డులో అక్రమంగా నాలాను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తుండగా మున్సిపల్ కార్యాలయ అధికారులు మోకాపైకి వెళ్లి పరిశీలించగా మొరంతో నాలాను మూసి వేయడం జరిగింది అట్టి నాలాను మున్సిపల్ కార్యాలయం నుండి మూసివేసిన నాలాను మరల జెసిబి సహాయంతో తీయడం జరిగింది బఫర్ జోన్ లో నిర్మించిన బేస్మెంట్ను కూడా కూల్చివేయడం జరిగింది అలాగే కోరుట్ల పట్టణంలో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయవద్దని తెలియజేయడమైనది కావున కోరుట్ల పట్టణంలో అక్రమ నిర్మాణాలు చేపడితే 2019 నూతన మున్సిపల్ చట్టం ప్రకారం అక్రమ కట్టడాలను తొలగిస్తామని ఇంటి నిర్మాణాలలో ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్ సూచించారు కావున పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులకు సహకరించి పట్టణ అభివృద్ధికి తోడ్పడగలరని కోరారు.

# ఎమ్మెల్యే సంజయ్ ని క్యాంపు కార్యాలయంలో కలిసిన గాజంగి నందయ్య



జగిత్యాల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి మొదటిసారిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్యను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గం లో సర్పంచ్ ఎన్నికలలో మెజార్టీ గ్రామపంచాయతీలలో ఏకగ్రీవ ఎన్నిక జరిగేలా అభ్యర్థులను ప్రోత్సహించడానికి నిర్ణయించారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం...

**– నూతన పాలకవర్గాన్ని అభినందించి సన్మానించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) సారంగాపూర్ మండలం రంగంపేట వడ్డెర కాలనీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ పూర్తయి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ఒక్కో నామినేషన్ రాగా నూతన పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన పాలకవర్గం బుధవారం జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలవగా వడ్డెర కాలనీ నూతన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని శాలువాతో సత్కరించి అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ వల్లపు మాధవి బాపిరాజు ఉపసర్పంచ్ చెల్లా లావణ్య మల్లేశం వార్డు సభ్యులు పోగుల ఎల్లయ్య బోదాసు మధు వర్ష పల్లపు నాంపల్లి దండగుల రమేష్ పల్లపు పుష్పలత నాయకులు మాజీ జెడ్పిటిసి ముసుకు ఎల్లారెడ్డి మధ్యలో ఆనంద్ గిరి నాగభూషణం అడువాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు...

**– రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ రాణి కుముదిని**





జగిత్యాల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ రాణి కుముదిని అన్నారు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ రాణి కుముదిని జిల్లా కలెక్టర్ ఎస్పీ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ అశోక్ కుమార్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి రమేష్ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజగౌడ్ లతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలన్నారు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల కేటాయింపు బ్యాలెట్ పేపర్ల పై ముద్రణ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలన్నారు సింగిల్ నామినేషన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్ టేకింగ్ తీసుకోవాలని సర్పంచ్ పదవుల వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు ఓటర్ స్లిప్పుల పంపిణీకి షెడ్యూలు తయారు చేయాలని ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో మొదటి రెండు విడతలలో ఎక్కడ కూడా సింగిల్ నామినేషన్ మాత్రమే దాఖలైన స్థానాలు లేవని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు అవసరమైన మీద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డిసెంబర్ 6న పోలింగ్ సిబ్బంది శిక్షణ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు అనంతరం జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందన్నారు జిల్లాలో అంతర్ జిల్లాల చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామన్నారు ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు.

ఈ సమావేశంలో డిపివో రఘువరన్ జిల్లా నోడల్ అధికారులు మదన్మోహన్ రేవంత్ జిల్లా ఎన్నికల విభాగం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంసీసీ కంట్రోల్ రూమ్ ఎంసిఎంసి కేంద్రాన్ని పరిశీలించిన జనరల్ అబ్జర్వర్...



జగిత్యాల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా జనరల్ అబ్జర్వర్ జి.రమేష్ బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఎంసీఎంసీ (మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ) ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ రూమ్ ఎంసీసీ కంట్రోల్ రూమ్ ఫిర్యాదు కేంద్రాన్ని పరిశీలించారు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఫిర్యాదులకు తక్షణ ప్రతిస్పందన అవసరమని ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా నిష్పాక్షికంగా శాంతియుతంగా జరిగేలా మోడల్ ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) ని కఠినంగా అమలు చేయాలని తెలిపారు ఫిర్యాదు రిజిస్టర్లు డాక్యుమెంటేషన్ రియల్ టైమ్ మానిటరింగ్ సిస్టమ్ లను సమీక్షించారు వాటి పని తీరు సత్వర ఫిర్యాదుల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎంసీసీ కంట్రోల్ రూమ్ ఎంసీఎంసీ సభ్యులు 24/7 కంట్రోల్ రూమ్ ద్వారా అందిన అన్ని ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటున్నామని అవసరమైన చర్యల కోసం అప్రమత్తం చేస్తున్నామని వివరించార జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పాక్షికంగా శాంతియుతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జనరల్ అబ్జర్వర్ కోరారు ఈ పరిశీలనలో డిపివో రఘువరన్ ఎంసిఎంసి నోడల్ అధికారి పి నరేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




జగిత్యాల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రముఖ కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం సందర్శించారు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు ఆలయ అర్చకులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా మీడియాతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు కోనసీమలో విపత్తు సంభవిస్తే తెలంగాణకు ఏం సంబంధం అంటూ చేసిన వ్యాఖ్యలు బాధాకరం అని ఇరువు రాష్ట్రాల మధ్య సౌహార్దం సోదరభావం నెలకొన్న సమయంలో ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడటం సరైంది కాదన్నారు తెలంగాణ గురించి మాట్లాడేటప్పుడు పరస్పర గౌరవం పాటించడం అవసరమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు అలాగే పవన్ కళ్యాణ్ తప్పనిసరిగా బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు మీ సినిమాలను తెలంగాణ ప్రజలు అపారంగా ఆదరించారు కళాకారులకు రెండు రాష్ట్రాల ప్రజలు చూపే ప్రేమకు సరిహద్దులుండవు అలాంటి అభిమానుల మనసుకు నొప్పించే వ్యాఖ్యలు చేయడం తగదంటూ మంత్రి మండిపడ్డారు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు విషయాని కొస్తే ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో పని చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు ప్రజల సమస్యలను ప్రాంతాల వారీగా సమీక్షించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాల సందర్శన...

**– అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్**



జగిత్యాల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ గ్రామ పంచాయతీ ఎన్నికల పరిశీలనలో భాగంగా మూడవ విడత మొదటి రోజు నామినేషన్ ల స్వీకరణ జరుగుతున్న నేపథ్యంలో బుగ్గారం మండల కేంద్రంతో పాటు సిరికొండ వెల్గొండ శేకల్ల గ్రామాల్లోని నామినేషన్ కేంద్రాలను సదర్శించారు అక్కడ నామినేషన్ ల ప్రక్రియ తీరును ఆన్లైన్ డేటా ఎంట్రీ నీ క్షుణ్ణంగా పరిశీలించారు ఇట్టి ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్నందుకు ఎంపిడివో ను ఆ కేంద్రాల ఆర్వో లు పంచాయతీ సెక్రెటరీ లు డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అభినందించారు ఈ కార్యక్రమంలో బుగ్గారం ఎంపిడివో సుమంత్ సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిల్లర మాటలు మానుకోవాలి...!

**– హిందూ దేవుళ్ల పై వెటకారపు మాటలతో హేళన..!**



కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) మందు తాగేటోళ్ళకు వేరే దేవుడు అంటూ తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిని అనే విషయాన్ని మరిచిపోయి వ్యంగ్యపు వ్యాఖ్యలు చేయడం సరి కాదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అన్నారు చుట్టూ ఉన్న హిందువు నాయకులు వెకిలిగా నవ్వుతున్నారు తప్ప కనీసం వారించే ప్రయత్నం చేయడం లేదని నీకెందుకు రేవంత్ నీకు నచ్చిన దేవుడిని నువ్వు మొక్కు ఎవరు ఏం అన్నారని ప్రశ్నించారు కాంగ్రెస్ లో చేరనప్పుడు బానే ఉంటువి గా ఇప్పుడు ఏమైంది నీకు అంటూ ప్రశ్నించారు కొంపదీసి మతం మారినవా? అన్నారు మతమార్పిడి అయిన వాళ్ల లాగానే మాట్లాడుతున్నావ్ క..చేసిండ్రా ఏంది అంటూ ఎద్దేవా చేశారు మోగోనివైతే గిట్లనే యేసును అల్లాను కూడా అనాలి అంటున్నారు హిందువులుని ప్రశ్నించారు బీజేపీ పార్టీ తో రాజకీయం చెయ్ ఓకే కానీ హిందూ దేవతల గురించి సనాతన ధర్మం గురించి పిచ్చి పిచ్చి గా మాట్లాడితే కేసీఆర్ కు పట్టిన గతే త్వరలో నికు హిందువులు పట్టిస్తారు మీ వాక్యాల్ని వెనక్కి తీసుకుంటూ హిందూ సమాజానికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అన్నారు

# కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఖాతాలో మూడో సర్పంచ్ ఏకగ్రీవం...



కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని మెట్పల్లి మండలం చింతలపేట గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట చిన్నయ్య ఉప సర్పంచ్ గా బోత్కూరి లింగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచి తోట చిన్నయ్య ఉపసర్పంచ్ బోత్కూరి లింగారెడ్డి మెట్పల్లి పట్టణ జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ను మర్యాదపూర్వకంగా కలవగా వారికి జువ్వాడి నర్సింగరావు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు చింతలపేట గ్రామ నూతన సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తోట చిన్నయ్య ఉపసర్పంచ్ బోత్కూరి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జువ్వాడి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసిన చింతలపేట నూతన సర్పంచ్ ఉపసర్పంచ్



కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని మెట్పల్లి మండలం చింతలపేట గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట చిన్నయ్య ఉప సర్పంచ్ గా బోత్కూరి లింగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ తోట చిన్నయ్య ఉపసర్పంచ్ బోత్కూరి లింగారెడ్డి కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలవగా వారికి జువ్వాడి కృష్ణారావు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు చింతలపేట గ్రామ నూతన సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన తోట చిన్నయ్య ఉపసర్పంచ్ బోత్కూరి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ పకడ్బంధీగా నిర్వహించాలి...

**- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) నామినేషన్ల కేంద్రాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలకు సంబంధించి 6 మండలాల్లోని గ్రామ పంచాయతీల్లోని 119 సర్పంచ్ స్థానాలకు 1088 వార్డు స్థానాలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా బుధవారం గొల్లపెల్లి మండల కేంద్రం చిల్వకోడూర్ తిరుమలాపూర్ గ్రామాల్లో పెగడపెల్లి మండలం నంచర్ల గ్రామంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలన్నారు నామినేషన్ కేంద్రాలలో అవసరమైన మేర సదుపాయాలు ఉన్నాయా అని పరిశీలించారు మూడవ విడత నామినేషన్లు డిసెంబర్ 3 నుంచి డిసెంబర్ 5 వరకు మూడు రోజుల పాటు స్వీకరిస్తారని తెలిపారు చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున అందుకు తగు విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులందరు సమన్వయం చేసుకోవాలని సూచించారు.

చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్లు తిరస్కరణకు గురవుతాయని అందుకని అభ్యర్థులు ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ప్రతి నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు ఉదయం 10 గంటల 30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు.

ఈ సందర్శనలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి గొల్లపెల్లి పెగడపెల్లి తహసిల్దార్ లు మాజీద్ ఆనంద్ కుమార్ ఎంపీడీవో లు రవీందర్ ప్రేమ్ సాగర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సందర్శన...

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి డిసెంబర్ 03 (వుదయం విలేఖరి) మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను బుధవారం సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కాంగ్రెస్ పాలన వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా సంబరాలు చేసుకుంటున్న ప్రభుత్వం కానీ ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన కష్టాలు మాత్రం ఎవరూ పట్టించుకోలేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా అసెంబ్లీ లోనూ ప్రెస్ మీట్లలోనూ నేను స్పష్టంగా చెబుతున్నాను మెట్పల్లి కోరుట్ల ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు కానీ ప్రభుత్వం మాత్రం సంబరాల్లో మునిగిపోయింది కేసీఆర్ ప్రభుత్వంలో 90శాతం పూర్తైన ప్రభుత్వ ఆసుపత్రి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్కూల్స్ రోడ్లు ఇవన్నీ నేటికీ అన్నీ అర్ధాంతరంగా ఆగిపోయాయయని ప్రస్తుతం ఉన్న మెట్ పల్లి ప్రభుత్వాసుపత్రి తీవ్రంగా పాడైపోయి ప్రజలు అవస్థలు పడుతున్నారు శ్రద్ధ తీసుకునే పరిస్థితి లేదు పెచ్చులు ఊడిపోతున్నాయని దయచేసి రెండు చేతులు జోడించి వేడుకుంటున్నాను మా నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కనీస వసతులు వెంటనే కల్పించండని ఆసుపత్రిలో ఎక్విప్మెంట్లు పెయింటింగ్ స్టాఫ్ అన్ని పెండింగ్ లో ఉన్నాయి ఇవి తక్షణమే పూర్తి చేసి ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుకుంటున్నానని తెలిపారు అవసరమైతే ఈ హాస్పిటల్ కు మీ పేర్లు పెట్టుకోండి కానీ హాస్పిటల్ త్వరగా పూర్తవ్వాలని ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడండని తెలిపారు కొత్త పథకాలు ప్రకటించకపోయినా పర్లేదు కానీ కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులను అయినా పూర్తి చేయండని రోడ్లు లేవు డ్రైనేజీలు దారుణంగా ఉన్నాయి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు అర్థాంతరంగా ఆగిపోయాయి స్కూల్స్ హాస్పిటల్ పరిస్థితి రోజు రోజుకీ దిగజారుతోందని ఇంత దుస్థితి ఉన్నప్పటికీ మీరు కొత్తగా 'ఏఐ సిటీ 4వ సిటీ నిర్మిస్తామని చెబుతున్నారు ముందు ఉన్న పట్టణాలు కాపాడండి తర్వాత కొత్త కలలు కనండిని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులను ఆదరించండి..

**- జిల్లా విద్యాధికారి రాము**



జగిత్యాల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) దివ్యాంగ విద్యార్థులను ఆదరించాలని వారందరిని దేవుడిచ్చిన ప్రసాదంగా భావించాలే తప్ప భారంగా భావించరాదని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము అన్నారు స్థానిక భవితా కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బహుమతుల ప్రధానోత్సవకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఈవో హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ దివ్యాంగులను ప్రోత్సహించి శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడాలన్నారు పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు మాట్లాడుతూ దివ్యాంగులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతి విభాగాల్లో ఎదగాలన్నారు దివ్యాంగుల దినోత్సవం ముఖ్య ఉద్దేశం దివ్యాంగులను గౌరవించి వారి అవసరాలను తీర్చి సమాన హక్కులు కల్పించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు చేయాలన్నారు ఈసందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఐఆర్ఈపిలు రాజేందర్ రాజబాబు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్యను సన్మానించిన ఖుతుబోద్దీన్ పాషా



కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) అధ్యక్షులు గాజంగి నందయ్య ని బుధవారం మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు మెట్ పల్లి పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజీత్ రావు నివాసానికి వచ్చిన నందయ్య ను ఖుతుబోద్దీన్ పాషా కలసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నుండి బీఆర్ఎస్ లోకి చేరిక...

**- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం**



మెట్ పల్లి డిసెంబర్ 03 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ ఆధ్వర్యంలో మెట్ పల్లి మండలం కొండ్రికర్ల గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ బైర హరీష్ లు భారత రాష్ట్ర సమితి పార్టీ లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మారు సాయిరెడ్డి గడ్డం రాజారెడ్డి మెండే రమేష్ గడ్డం నర్సయ్య గంట మల్లేష్ బద్దం రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ...




జగిత్యాల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో రెండవ విడత 7 మండలాల్లో 144 గ్రామ పంచాయతీ ఎన్నికలకు 1276 వార్డు స్థానాలకు చివరి రోజు సర్పంచ్ స్థానాలకు 941 వార్డు మెంబర్ స్థానాలకు 2927 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి సత్యప్రసాద్ తెలిపారు సర్పంచ్ స్థానాలకు బీర్పూర్ 85 జగిత్యాల 37 జగిత్యాల రూరల్ 179 కొడిమ్యాల 165 మల్యాల 151 రాయికల్ 205 సారంగాపూర్ 119 వార్డు మెంబర్ స్థానాలకు బీర్పూర్ 275 జగిత్యాల 117 జగిత్యాల రూరల్ 550 కొడిమ్యాల 509 మల్యాల 526 రాయికల్ 598 సారంగాపూర్ 352 నామినేషన్లు వచ్చినట్టు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి.సత్య ప్రసాద్ తెలిపారు.

# కాంగ్రెస్ ఖాతాలో రెండవ సర్పంచ్ ఏకగ్రీవం...

**- జువ్వాడి నర్సింగరావును మర్యాదపూర్వకంగా కలిసిన నగేష్**



కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం యామాపురం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కనుక నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఏకగ్రీవంగా ఎన్నికైన కనుక నరేష్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ను మర్యాదపూర్వకంగా కలవగా జువ్వాడి నర్సింగరావు నగేష్ కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ నగేష్ ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూడా శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండ్రికర్ల బిజెపి కార్యకర్త ఇంట్లో మల్లన్న పట్నాలు...



మెట్ పల్లి డిసెంబర్ 03 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం కొండ్రికర్ల గ్రామ భారతీయ జనతా పార్టీ కార్యకర్త కసడి సంజీవ్ నివాసంలో జరిగిన మల్లన్న పట్నాల కార్యక్రమానికి హాజరైన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం



జగిత్యాల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) వైకల్యం దేనికైనా అడ్డు రాదని నిరూపించే ఆదర్శనీయులు దివ్యాంగులని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు బుధవారం సీనియర్ సిటిజన్స్ జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న 12 మంది వృద్ధ దివ్యాంగులను హరి అశోక్ కుమార్ సన్మానించారు అనంతరం అయన మాట్లాడుతూ ర్యాంపులు వారు నడవడానికి కాదు వారికి గౌరవం కోసం నిర్మించాలన్నారు వారు సమాజానికి ఒక ఆస్తి అంటూ వారిలో ప్రతిభ ను కనుగొనడానికి మనకు మంచి సంకల్పం కావాలన్నారు దివ్యాంగుల ఆనందం మన ఆనందంగా భావించే రోజు వచ్చి నప్పుడే అదే నిజమైన దివ్యాంగుల దినోత్సవమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి హన్మంత్ రెడ్డి వివిధ సంఘాల ప్రతినిధులు పూసాల అశోక్ రావు ఎండి యాకుబ్ కట్ట గంగాధర్ పబ్బా శివానందం బి రాజేశ్వర్ ఓజ్జల బుచ్చిరెడ్డి బొబ్బటి కరుణ రాధ గంగం జలజ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలి...

**- అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత**



కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వేగవంతంగా కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు బుధవారం మేడిపల్లి మండల కేంద్రంలోని కాచారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం రంగాపూర్ గ్రామం కోరుట్ల మండల కేంద్రంలో రైస్ మిల్లు లను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకొని కొనుగోలు చేసిన వరి ధాన్యంను వెంటది వెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని కొనుగోలు నిర్వాహకులతో పేర్కొన్నారు ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలన్నారు రైతులు తేమ శాతం ను పాటిస్తూ కొనుగోలు నిర్వాహకులకు సహకరించాలన్నారు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని రైతులకు 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు గోనె సంచుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు రైస్ మిల్లు కు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని సెంటర్ నిర్వాహకులతో సమన్వయం చేసుకోవాలని రైస్ మిల్లు యజమానులకు సూచించారు రికార్డులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య క్లస్టర్ అధికారులు సివిల్ సప్లై అధికారులు సెంటర్ ఇంచార్జులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 53 లక్షలతో రోడ్డు డ్రైనేజీ బీటీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ...

**- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 12,28,29,30వ వార్డులలో 53 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు డ్రైనేజీ బీటీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం అనునిత్యం కృషి చేస్తానని రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే మంచి.నీళ్ల బావి గాంధీనగర్ చలిగల్ వరకు బ్లాక్ స్పాట్ రోడ్డుకు కృషి చేయటం జరిగిందని చింత కుంట బతుకమ్మ ఘాట్ పార్కు అభివృద్ధి చేయటం జరిగిందని చింతకుంట స్మశాన వాటిక అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తానని తాగు నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బంది ఉన్నా సహించేది లేదని 37 మంది వాటర్ మెన్ లు ఉన్నారన్నారు గతంలో పాత పైప్ లైన్ తో నీటి లీకేజీ లతో ప్రజలకు ఇబ్బంది ఉండేదని ఎలుక బావి వద్ద సంపు ధరూర్ క్యాంప్ లో నిరుపయోగంగా ఉన్నా ట్యాంక్ ఉపయోగం లోకి తీసుకురావడం ఎస్ కే ఎన్ ఆర్ ధర్మ సముద్రంలో నూతన ట్యాంక్ ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అర్బన్ హౌసింగ్ కాలని ప్రజల కోసం సరస్వతి గుట్ట పై అతిపెద్ద ట్యాంక్ తో తాగు నీరు సరఫరా చేస్తున్నామన్నారు అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేస్తానని యావర్ రోడ్డు వెడల్పు కు కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువాల జ్యోతి లక్ష్మణ్ డిఈ ఆనంద్ బాలే శంకర్ వార్డు మాజీ కౌన్సిలర్ లు పంబాల రాము మేక పద్మావతి పవన్ మ్యాకల పవన్ దుమాల రాజ్ కుమార్ పెద్దింటి రాజు ఏఈ అనిల్ లక్ష్మీ టిపిబిఓ శ్రీకర్ తాజా మాజీ కౌన్సిలర్ లు వార్డు నాయకులు మహిళలు యువకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం...



కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు హిందూ దేవి దేవతల పైన అనుచిత వాక్యాలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగిందని ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్ చెట్లపల్లి సాగర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కొత్తగూడెం బహిరంగ సభలో హిందూ దేవుళ్ళను కించపరిచి మాట్లాడడం సిగ్గుచేటని హిందువులకు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఇలాంటి వాక్యాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుదవేణి మహేష్ తిరుమల వాసు పోతుగంటి శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్లు మాడవేణి నరేష్ ఉపాధ్యక్షులు తోట రాజేశం ముల్క ఆంజనేయులు మైదాం సత్యనారాయణ సత్యనారాయణ ఎమ్మెస్ అక్మల్ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాగిడే మహేష్ భారతీయ జనతా యువమోర్చా కోరుట్ల పట్టణ అధ్యక్షులు కళారా సాహిత్యం పట్టణ ప్రధాన కార్యదర్శి గోనెల రాజశేఖర్ త్రైదాల ప్రశాంత్ ఆకుల ఆనంద్ పంబల అజయ్ ప్రేమ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.